జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 03 నవంబర్ 2026 పేజీలు:11



లాల్ తండాలో వారపు సంతకు శ్రీకారం..

సంతను ప్రారంభించిన

సర్పంచ్ తేజావత్ అండాలు....

మోతె నవంబర్2 (ప్రజాజ్యోతి):

గ్రామీణ ప్రజలకు స్థానికంగానే నిత్యావసర సరుకులు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో సూర్యాపేట జిల్లా మోతె మండలం లాల్ తండాలో నూతన వారపు సంతను ప్రారంభించారు.

వివరాలు 2లో

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీకి ముహూర్తం ఖరారు

ఈనెల 6న,రాష్ట్ర మంత్రుల చే లబ్ధిదారులకు పంపిణీ

అన్ని ఏర్పాట్లు పక్కాగా సిద్ధం చేయాలి



- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, నవంబర్ 02,(ప్రజాజ్యోతి):

ఏళ్ల తరబడి సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేదల కల సహకారం కానుంది... కోట్ల రూపాయల ప్రజాధనంతో మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ సమీపంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం పూర్తయినప్పటికీ...ఏళ్ల తరబడి లబ్ధిదారులకు అందక శిధిలావస్థకు చేరుకున్న పరిస్థితుల్లో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) ప్రత్యేక చొరవతో సకల సౌకర్యాలతో లబ్ధిదారులకు పంచేందుకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సిద్ధం చేశారు.ఈ నెల 6న, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అద్లూరి లక్ష్మణ్ ల చేతులు మీదుగా లబ్ధిదారులకు అందించేందుకు ముహూర్తం ఖరారు చేశారు.

వివరాలు 2లో

దొంగతనం కేసులో ఇద్దరికి రెండేళ్ల జైలు

చిట్యాల నవంబర్ 02 (ప్రజా జ్యోతి):

చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను దోషులుగా నిర్ధారిస్తూ నల్గొండ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు రెండేళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించిందని ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.క్రైమ్ నంబర్ 131/2026, సీసీ నంబర్ 667/2026, సెక్షన్ 305(బి) బీఎన్ఎస్ కింద నమోదైన కేసులో నీలాపు నీలయ్య(26), బత్తిని నరేష్ అలియాస్ లప్పీ నరేష్(29)లను దోషులుగా తేల్చారు.నిందితులు చెర్లపల్లి కేంద్ర కారాగారం నుంచి కోర్టుకు హాజరుకాగా మెజిస్ట్రేట్ బహిరంగ న్యాయస్థానంలో తీర్పు వెల్లడించారు.నిందితులకు రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా, చెల్లించని పక్షంలో 15 రోజుల జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఎన్.కృష్ణయ్య, దర్యాప్తు అధికారిగా ఎస్ఐ ఎం.రవికుమార్ వ్యవహరించారు.డీఎస్పీ శివరాం రెడ్డి, సీఐ ఎస్.సురేష్, ఎస్టేచ్ఓ బి.వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో విచారణ కొనసాగగా, కోర్టు డ్యూటీ అధికారిగా కానిస్టేబుల్ ఎ.ముత్తిలింగం, లైజన్ అధికారులుగా హెడ్ కానిస్టేబుల్ పి.నరేందర్, కానిస్టేబుల్ ఎన్.మల్లికార్జున్ సమన్వయం చేశారు.

కట్టంగూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారిపై విషాదం..

ఇద్దరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



నల్లగొండ నవంబర్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్--విజయవాడ 65వ నంబర్ జాతీయ రహదారిపై నల్గొండ జిల్లా కట్టంగూర్ మండలం చెర్వుఅన్నారం క్రాస్‌రోడ్ వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.

వివరాలు 2లో

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీకి ముహూర్తం ఖరారు

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) శ్రీనివాస్ నగర్ వద్ద ఏర్పాటుచేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను, సౌకర్యాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ, ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చే మంత్రులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజలకు






ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా సభా ప్రాంగణం,వేదిక ఏర్పాటు, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా కృషి చేస్తోందని, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీ కార్యక్రమం పండుగవాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డివో ఎస్. రమణారెడ్డి, ఎం ఆర్ ఓ లు శ్రీనివాస శర్మ , శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజ,ఎంపిడిఓ శేషగిరి శర్మ , ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి

పోలీసులు, క్షతగాత్రుడు ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం లక్కరాజుగార్లపాడు గ్రామానికి చెందిన జొన్నలగడ్డ వాసు (22), అతని సోదరుడి వరుసయ్యే ప్రశాంత్ హైదరాబాద్‌లో కొంతకాలంగా సెంట్రింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం స్వగ్రామానికి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ నుంచి బయలుదేరారు. మార్గమధ్యలో నార్కట్‌పల్లి వద్ద నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన గోగుల స్వాతి (30) నకిరేకల్ వరకు లిఫ్ట్ అడగడంతో ఆమెను వాహనంపై ఎక్కించుకుని ముగ్గురూ ప్రయాణం కొనసాగించారు.ఈ క్రమంలో కట్టంగూర్ మండలం చెర్వుఅన్నారం క్రాస్‌రోడ్ వద్దకు చేరుకోగానే, ద్విచక్ర వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే క్రమంలో వెనుక నుంచి వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. అనంతరం ఆ వాహనం మృతులపై నుంచి వెళ్లడంతో జొన్నలగడ్డ వాసు, గోగుల స్వాతి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రశాంత్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న సీఐ రాజశేఖర్, కట్టంగూర్ ఎస్సై దగ్గుల క్రాంతికుమార్ పోలీసు సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం



నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు.

లాల్ తండాలో వారపు సంతకు శ్రీకారం..

మొదటిపేజీ తరువాయి

గ్రామ సర్పంచ్ బానోతు ఆండాలు చొరవతో ఏర్పాటు చేసిన ఈ సంతను సోమవారం మాజీ జెడ్పీటీసీ బానోతు మాతృనాయక్‌తో కలిసి ప్రారంభించారు.ప్రతి సోమవారం సంత సందడి ఇకపై ప్రతి సోమవారం లాల్ తండాలో వారపు సంత నిర్వహించనున్నారు. కూరగాయలు, నిత్యావసర సరుకులు, ఇతర వస్తువులు ఒకేచోట లభించనున్నాయి. దీంతో లాల్ తండాతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు దూర ప్రాంతాలకు వెళ్లే ఇబ్బందులు తప్పనున్నాయి.

వ్యాపారులకు ఉపాధి.. ప్రజలకు సౌకర్యం

వారపు సంత ఏర్పాటుతో స్థానిక వ్యాపారులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలకు ఊతం లభించనుంది. గ్రామంలోనే సంత అందుబాటులోకి రావడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ ఆండాలుకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు సాలమ్మ సైదులు, మాజీ సర్పంచ్ భద్రమ్మ బాలాజీ, కీలుగాని వెంకన్న, బానోతు శీను (పంతులు), పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



రైతు సంఘం జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

- అకాల వర్షాలకు నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- రైతు సంఘం నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు చింతపల్లి బయన్న

నార్కట్ పల్లి, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):

నార్కట్ పల్లి మండలంలోని అవురవాణి గ్రామంలో రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈనెల 15న ఎన్జీ కాలేజీలో లక్ష మంది రైతులతో బహిరంగ సభ ఉంటుందని అట్లాగే 14వ తేదీన గడియారం సెంటర్లో రైతు అగ్రి షో నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్నామని అన్నారు. అసలే ఎలినోవల్ల రైతులు ఇబ్బంది పడుతుంటే అకాల వర్షం వల్ల రైతులు పూర్తిగా నష్టపోయారని అధికారులు వెంటనే స్పందించి గ్రామాలలోకి వెళ్లి సర్వే చేసి రైతులకు,కౌలు రైతులకు ఎకరానికి 30వేల రూపాయలు నష్టపరిహారం కింద ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. ఔరవాణి నుండి కొండపాకని గూడెం వెళ్లే రోడ్డు కంకర తేలి రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే రోడ్డు పూర్తి చేయాలని అన్నారు. బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం నుండి గ్రామాలలో



ఉన్న చెరువులకు నీరు నింపి రైతుల్ని ఆదుకోవలని నవంబర్ 15వ తేదీన నల్లగొండ ఎన్జీ కాలేజీలో జరిగే బహిరంగ సభకు జిల్లాలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు పెద్దులు ,కుమ్మరి శంకర్, దండు రవి,ఆమనగంటి ఐలయ్య, శాఖ కార్యదర్శి కల్లూరి కంఠమహేశ్వర్, నిరుడు కృష్ణారెడ్డి,నాగ చారి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోండి

- రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి పిలుపు

భువనగిరి,నవంబర్ 2 (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ అమూల్యమైన ఓటును నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రయివేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ల మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సూర్య నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ,ప్రజాస్వా మ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును ప్రతి పట్టభద్రుడు సద్వినియోగం చేసుకోవా లనిసూచించారు.పట్టభద్రుల సమస్యలను శాసన మండలిలో సమర్థవం తంగా వినిపిం చేందుకు, విద్యావంతుల గొంతుకను బలంగా వినిపించేందుకు పట్టభద్రుల ఓటు ఎంతో కీలకమని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసి,ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. యువత, ఉద్యోగులు,ఉపాధ్యా యులు,నిరుద్యోగ పట్ట భద్రులు ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.“ఓటు మన హక్కు ఓటు మన బాధ్యత. ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య బలోపేతానికి తన వంతు కృషి చేయాలి” అని సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.



ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

మున్సిపల్ చైర్పర్సన్ బాలమణి భాస్కర్,

ఆలేరు నవంబర్ 2 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బాలమణి భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి చైతన్య హాజరై మాట్లాడుతూ నవంబర్ రెండవ తేదీ నుంచి ఏడవ తేది వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 75 దూడలకు నట్టల నివారణ మందులను అందించ మన్నారు. ఈ కార్యక్రమంలో మోరిగాడి జలంధర్, రాజబోయిన జలంధర్, కొండ సాయిరెడ్డి, మహేష్ ,లత ,సుభాష్ ,శ్రవణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.





ఖమ్మం,వరంగల్,నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో గెలిపించాలి

ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ



భువనగిరి,నవంబర్ 2 (ప్రజాజ్యోతి)

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించు కోవాలనుకునే అర్హులైన, పట్టభద్రులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ,విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వరంగల్-- ఖమ్మం-- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఆశీర్వాదం తో నేను ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్నానని తెలిపారు.పట్టభద్రులైన ఎస్సి,ఎస్టీ,బీసీ మైనారిటీ ఓటరు మహాశయులారా తమ విలువైన ఓటును తనకు వేసి,అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. అలాగే భువనగిరి నియోజకవర్గ పరిధిలోకి వచ్చే పట్ట బద్రులు మరియు యాదాద్రి భువనగిరి జిల్లాలోని అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దరఖాస్తుకు నవంబర్ 6 చివరి తేదీ

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితా కొత్తగా రూపొందిస్తు న్నందున గతంలో ఓటరుగా నమోదైన వారు సైతం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం నిర్ణీత ఫారం--18 ద్వారా ఆన్లైన్లో లేదా సంబంధిత ఎన్నికల అధికారుల వద్ద దరఖాస్తు సమర్పించవచ్చు.



అర్హతలు,అవసరమైన పత్రాలు

భారత పౌరుడై,సంబంధిత పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో సాధారణ నివాసిగా ఉండాలి.గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ లేదా సమాన అర్హత కలిగి ఉండాలి.2026 నవంబర్ 1 నాటికి డిగ్రీ అర్హత పొంది కనీసం మూడు సంవత్సరాలు పూర్తై ఉండాలి.డిగ్రీ సర్టిఫికెట్ లేదా నిబంధనల ప్రకారం అంగీకరించే విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి.నివాసానికి సంబంధించిన అవసరమైన ఆధారాలను జతచేయాలి.అర్హులైన పట్టభద్రులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు సమర్పించిన అనంతరం ఓటరు జాబితాలో తమ పేరు నమోదైందో లేదో నిర్ధారించుకోవాలని బ్రదర్ షఫీ కోరారు.

ఆన్లైన్ దరఖాస్తు, అధికారిక సమాచారం కోసం:

తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి వెబ్సైట్:
https://ceotelangana.nic.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మంగళవారం 03 నవంబర్ 2026

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు పట్టభద్రుల ఓటుతో గుణపాఠం చెప్పాలి

- నిరుద్యోగులను, విద్యార్థులను, రైతులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి

- కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్







కోదాడ టౌన్, నవంబర్ 02 (ప్రజా జ్యోతి)

కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన ఽ సమీక్ష మరియు పత్రికా విలేకరుల సమావేశం కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ వారి నివాసం నందు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ , ఖమ్మం -నల్గొండ- వరంగల్ జిల్లాల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఎన్నికల పరిశీలకులు తిప్పన విజయ సింహారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఓటు నమోదు ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, గత నాలుగు వారాలుగా పార్టీ శ్రేణులు ప్రతి ఇంటి తలుపు తట్టి ఓటర్లను చైతన్యపరిచారని, గత ఉప ఎన్నికల్లో మొత్తం 4,65,000 ఓట్లు నమోదు కాగా, ఈసారి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల చొరవతో ఆ సంఖ్య ఇప్పటికే 5 లక్షలు దాటిందని పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గంలో గతంలో 13,780 పైచిలుకు ఓట్లు ఉండగా, 2023 అక్టోబర్ 1 నాటికి డిగ్రీ పూర్తయిన వారికి అవకాశం కల్పించడంతో అదనంగా మరో 2 నుంచి 3 వేల ఓట్లుపెరిగి, మొత్తం 17 వేల ఓట్ల వరకు చేరే అవకాశం ఉందని అంచనా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నిరుద్యోగులు, విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు వారిని పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, సింగరేణి, ప్రైవేట్ ఉద్యోగులు, ఆర్టిజన్లకు ఎలాంటి భద్రత లేకుండా పోయిందని, అలాగే రైతులకు కరెంట్, సాగునీరు, కనీసం యూరియా కూడా దొరకని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. గత మూడేళ్లుగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు లేవని, జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని, కేసీఆర్ తెచ్చిన గురుకుల వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున మిగిలి ఉన్న ఈ కొద్ది రోజుల్లో విద్యావంతులు, మేధావులు ఫారం-18 నింపి తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరుతూ, ప్రస్తుత రాక్షస పాలనను అంతమొందించడానికి పట్టభద్రులు తమ ఓటును అస్త్రంగా వాడుతూ ఒక నిశ్శబ్ద విప్లవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పి, భవిష్యత్తులో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వారికి ప్రజాదరణ లేదని స్పష్టం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం

ఆలేరు నవంబర్ 2 (ప్రజా జ్యోతి)



ఇటీవల భారతీయ జనతా యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా పేరేపు ఆనందు భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యవర్గంలో చోటు దక్కినందుకు సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో పండిట్ దిన్ దయాల్ ఉపాధ్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షుడు మైదం భాస్కర్ ను ఉపాధ్యక్షుడు పేరేపు ఆనందును అభినందిస్తూ శాలువాతో చత్రపతి శివాజీ మెమొంటుతో ఘన సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా స్థాయి లీడర్ అయినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో కూడా యువజన సమస్యలపై పోరాడుతానాని తెలిపారు. భారతీయ జనతా పార్టీ గానేడు భారతదేశ చరిత్రను మూలాలను ప్రపంచ దేశాలకు తెలియజేసే విధంగా మన ప్రియతమ ప్రధాన నరేంద్ర మోడీ చేస్తున్న కృషిని భారతదేశ ప్రజలు గర్వించే విధంగా ప్రపంచ దేశాలకు పోటీపడే విధంగా మన దేశం ఉన్నందున గర్వకారణం గా ఉందన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ ఐదో వార్డ్ కౌన్సిలర్ పాసిక్ అంటే సంపత్ ఆనందుకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనని స్వచ్ఛంద సేవ సంస్థ గౌరవ సలహాదారుడు సిద్ధులు, గుజ్జా అశోక్ ఆలేటి శ్రీకాంత్ వల్లోజు సురేష్ వినయ్ శ్రావణ్ రవి సతీష్ సాయికృష్ణ శరత్ వెంకటేష్ యశ్వంతు సాయి గణేష్ సన్నీ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

షారాజీపేటలో దూడల నటల నివారణ

ఆలేరు నవంబర్ 2 (ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజుపేట గ్రామంలో సోమవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దూడల నట్టల నివారణ కార్యక్రమం గ్రామ సర్పంచ్ కంతి మధు నిర్వహించారు ఈ కార్యక్రమానికి పశు వైద్యాధికారి యాకుబ్ నాయక్ హాజరై మాట్లాడుతూ దూడల ఆరోగ్య సంరక్షణలో నట్టల నివారణ మందులు ఎంతో కీలకపాత్ర పోషిస్తున్నాయని వీటివల్ల దూడలు ఆరోగ్యంగా ఎదిగి పశుసంపద రద్దు చెందుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 57 దూడలకు ఉచితంగా నటన నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమంలో జే వి ఓ నరసింహ గోపాలమిత్రు సుధాకర్ శ్రీకాంతు గోపి తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మారేపల్లి క్రాంతి కుమార్ పటేల్

హాలియా,నవంబర్ 2(ప్రజా జ్యోతి):

అనుముల మండలం మారేపల్లి గ్రామానికి చెందిన మారేపల్లి క్రాంతి కుమార్ పటేల్ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు.ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు వాసుదేవుల వెంకట నరసయ్య పటేల్, రాష్ట్ర కోశాధికారి కంచి సత్యనారాయణ పటేల్, నాగార్జునసాగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆకుల శ్రీనివాస్ పటేల్, మన్నేపల్లి కృష్ణ పటేల్‌లకు క్రాంతి కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర అధ్యక్షుడి సూచనల మేరకు సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం,సామాజిక ఐక్యత కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ సభ్యులందరినీ సమన్వయం చేసుకుని ముందుకు సాగుతానని, త్వరలో భవిష్యత్ కార్యాచరణపై ప్రత్యేక సమావేశం నిర్వహించ నున్నట్లు వెల్లడించారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తానని స్పష్టం చేశారు.



కరాటే లో కోదాడ విద్యార్థుల పతకాల పంట







కోదాడ టౌన్ ,నవంబర్ 02 (ప్రజా జ్యోతి)

ఖమ్మం పట్టణంలోని వర్తక సంఘం భవనం నందు 32వ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ టోర్నమెంట్ జల్లెల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఆదివారం జరిగినటువంటి ఈ పోటీలలో నేతాజీ కరాటే అకాడమీ కోదాడకు చెందిన కుందూరు రూపక్,గోలి కార్తిక,మామిడి అశ్విక్,గోలి గుణసింహ, అనిపంగు కాంక్ష, కొన్నే ప్రణవ్, మామిడి ధార్మిక విద్యార్థులు కరాటేలో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి బంగారు,వెండి పతకాలను గెలుపొందారు.ఈ టోర్నమెంట్ కి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి గ్రాండ్ మాస్టర్,ప్రముఖ సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ విద్యార్థినిలకు ఆత్మ రక్షణకై కరాటే నేర్చుకుని ఉండాలని, ముఖ్యంగా నేటి మహిళలపై జరుగుతున్న అగత్యాలకు ధీటుగా ఎదుర్కొనేందుకు వారి ఆత్మ రక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుందని సూచించారు.కరాటే ద్వారా శారీరక దృఢత్వం మానసిక స్థితి ఏకాగ్రత పెంపొందించుకొనుటకై కరాటే ఎంతో పడుతుందని తెలిపారు. తదనంతరం ఆయన నేతాజీ కరాటే అకాడమీ (జే కే ఏ డబ్ల్యూ ఎఫ్) మాస్టర్ కుందూరు సూర్యను మెమెంటుతో సత్కరించి అభినందించారు.

అకాల వర్షానికి దెబ్బతిన్న పంట నష్టం అంచనాలను అధికారులు సిద్ధం చేయాలి....!

- నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ - క్షేత్రస్థాయిలో సాగు క్షేత్రాల పరిశీలన





దామరచర్ల,నవంబర్ 02,(ప్రజాజ్యోతి):

అకాల వర్షానికి ఆగమైన పంట నష్టం అంచనా వేసి నివేదికను సమర్పించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అధికారులను ఆదేశించారు. సోమవారం దామరచర్ల మండలం లోని బెట్టేతండా,రాళ్లవాగు తండా గ్రామాల్లో ఇటీవల అర్నాబ్ తుఫాన్ దాటికి వీచిన ఈదురుగాలులు, కురిసిన వర్షాలకు నేలకొరిగిన వరి పంటలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట నష్టానికి సంబంధించిన వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అకాల గాలివానల కారణంగా పంట దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.అనంతరం సంబంధిత వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, గాలివానల కారణంగా జరిగిన పంట నష్టాన్ని వెంటనే క్షేత్రస్థాయిలో అంచనా వేసి, నష్ట వివరాలతో నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు.నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన పరిహారం అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలనిఅధికారులను ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని, పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ.. రోడ్డంతా జలమయం!

- అభివృద్ధి నిధులు మంజూరైనా.. అధ్వానంగా రోడ్లు, మురుగు కాలువలు..

- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై పట్టణ ప్రజల ఆగ్రహం..

- నీటి పొదుపుపై కలెక్టర్ సూచనలు బేఖాతరు.. - తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్..

నల్గొండ, నవంబర్ 02 (ప్రజా జ్యోతి):

నల్గొండ పట్టణ కేంద్రంలోని గడియారం సెంటర్ నుంచి రామగిరి వెళ్లే మార్గంలో మిషన్ భగీరథ వాటర్ పైప్‌లైన్ లీకేజీ కావడంతో రోడ్డంతా నీటితో జలమయంగా మారింది. అసలే ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో విలువైన తాగునీరు ఇలా వృథాగా రోడ్డుపై పారుతుండటంపై పట్టణ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పైప్‌లైన్ లీకేజీని అరికట్టాలని కోరుతున్నారు.ఒకవైపు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని, ఒక్క బొట్టు నీటిని కూడా వృథా చేయకూడదని ప్రజలకు, అధికారులకు సూచిస్తుండగా.. మరోవైపు మిషన్ భగీరథ పైప్‌లైన్ నుంచి నీరు వృథాగా రోడ్డుపై పారుతుండటం అధికారుల పనితీరుపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. నీటి పొదుపుపై ఉన్నతాధికారులు చేస్తున్న సూచనలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

అభివృద్ధి నిధులు మంజూరైనా.. సమస్యలు పరిష్కారం వెక్కడ?

నల్గొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నగర మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని, నగర అభివృద్ధికి అవసరమైన నిధులు సైతం మంజూరయ్యాయని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. అయితే పట్టణంలోని పలు డివిజన్లలో రోడ్లు, మురుగు కాలువలు అధ్వానంగా ఉండటం, చిన్నపాటి వర్షాలకే రహదారులు జలమయంగా మారడం వంటి సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. నగర అభివృద్ధికి నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారం కాకపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై నీరు నిలిచిపోవడం, మురుగు కాలువలు సక్రమంగా శుభ్రం చేయకపోవడం, పైప్‌లైన్ లీకేజీలను సకాలంలో గుర్తించి మరమ్మతులు చేపట్టకపోవడం వంటి సమస్యలతో పట్టణ ప్రజలు సతమతమవుతున్నారు.

ప్రజల సొమ్ము వృథా అవుతోందని ఆవేదన..



నగర అభివృద్ధి కోసం కేటాయిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల అభివృద్ధి పనులు నిర్వీర్యమవుతున్నాయని, ప్రజల సొమ్ము దుర్వినియోగం అవుతోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అధికారులు సమస్యలను పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించాలి..



నగర అభివృద్ధికి ఆటంకంగా మారుతున్న సమస్యలపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీని వెంటనే అరికట్టి, నీటి వృథాను నివారించాలని, పట్టణంలోని అన్ని డివిజన్లలో రోడ్లు, మురుగు కాలువల పరిస్థితిని సమీక్షించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.నగర అభివృద్ధి కోసం మంజూరైన నిధులను ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగించి, నల్గొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఉన్నతాధికారులు ఈ సమస్యలపై స్పందించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రైతులకు బోనొఫర్ కంపెనీ ఆధునిక వ్యవసాయ పరికరాలు సద్వినియోగం చేసుకోవాలి

ఃనిడమనూరు పిఏసిఎస్ చైర్మన్ అంజయ్య

**నిడమనూరు,నవంబర్ 01 (ప్రజాజ్యోతి)ఃఃః

నాలుగో వార్డుపై కాంగ్రెస్ వివక్ష....

అభివృద్ధికి నిధులేవీ?

- చైర్మన్,కమిషనర్ తీరును నిరసిస్తూ

మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో ధర్నా,రాస్తారోకో...





హాలియా,నవంబర్2(ప్రజా జ్యోతి)

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు అభివృద్ధి పట్ల కాంగ్రెస్ పాలకవర్గం వివక్ష చూపుతోందని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆరోపించారు.మున్సిపల్ చైర్మన్, కమిషనర్ వ్యవహారశైలిని నిరసిస్తూ సోమవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ.. హాలియా మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం ఏర్పడినప్పటి నుంచి నాలుగో వార్డును అభివృద్ధికి దూరంగా ఉంచుతున్నారని విమర్శించారు.ఏడాది కాలంగా ఈ వార్డులో ఒక్క అభివృద్ధి పనికి కూడా నిధులు కేటాయించలేదని,బీఆర్ఎస్ కౌన్సిలర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారనే కారణంతోనే ప్రజాప్రతినిధిని అవమానించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.వార్డు ప్రజలు చెల్లించే పన్నులు మున్సిపాలిటీకి అవసరం లేదా? బీఆర్ఎస్ ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులకు ప్రభుత్వ నిధులు ఖర్చు చేయరా?అని ప్రశ్నించారు.జనరల్ స్థానమైన నాలుగో వార్డు నుంచి జంగాల సామాజిక వర్గానికి చెందిన కడమంచి ప్రమీల శ్రీనివాస్ విజయం సాధించడాన్ని కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని భగత్ ఆరోపించారు.మహిళా ప్రజాప్రతినిధి పట్ల వివక్ష చూపడం,వార్డు అభివృద్ధిని అడ్డుకోవడం సమంజసం కాదన్నారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయాలకు అతీతంగా అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టామని,కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహించిన వార్డులకు సైతం నిధులు కేటాయించామని గుర్తుచేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుకు నిధులు ఇవ్వకపోవడం దురదృష్టక రమన్నారు.హాలియా మున్సిపాలిటీలో అవినీతి,అక్రమాలు జరుగుతున్నాయని,ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అవకతవకలు జరుగుతున్నాయని,ఇళ్లు ఉన్నవారికి కూడా ఇళ్లు మంజూరు చేస్తున్నారని విమర్శించారు.అనర్హులకు ఇళ్ల కేటాయింపులు జరుగుతున్నాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారని ఆరోపించారు.(టియుఎఫ్ఐడిసి) ద్వారా హాలియా మున్సిపాలిటీకి మంజూరైన రూ.3.80 కోట్ల నిధులను కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న 11 వార్డుల్లోనే ఖర్చు చేయడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. నాలుగో వార్డుకు నిధులు కేటాయించకుండా అభివృద్ధిని అడ్డుకోవడం ప్రజాపాలన అనిపించుకోదన్నారు. ఇందిరమ్మ పాలన అంటే బలహీన వర్గాలు,దళితులు, గిరిజనులు రాజకీయంగా ఎదగకుండా అణచివేయడమేనా?అని ప్రశ్నించారు.కాంగ్రెస్ నాయకులు తమ వైఖరిని మార్చుకొని అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరో రెండేళ్లలో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని, ప్రస్తుతం జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని భగత్ కుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు,కౌన్సిలర్ కడమంచి ప్రమీల శ్రీను,నల్లగొండ సుధాకర్, కర్న నర్సిరెడ్డి,వడ్డే సతీష్ రెడ్డి, అన్నేపాక శ్రీనివాస్,సురభి రాంబాబు,సర్పంచ్ భాస్కర్ రెడ్డి,చేగొండి కృష్ణ యాదవ్, ఆంజనేయులు సైదాచారి బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



నట్టల నివారణ మందులు పంపిణీ

ఆలేరు నవంబర్ 2 (ప్రజా జ్యోతి):

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజుపేట గ్రామంలో సోమవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దూడల నట్టల నివారణ కార్యక్రమం గ్రామ సర్పంచ్ కంతి మధు నిర్వహించారు ఈ కార్యక్రమానికి పశు వైద్యాధికారి యాకుబ్ నాయక్ హాజరై మాట్లాడుతూ దూడల ఆరోగ్య సంరక్షణలో నట్టల నివారణ మందులు ఎంతో కీలకపాత్ర పోషిస్తున్నాయని వీటివల్ల దూడలు ఆరోగ్యంగా ఎదిగి పశుసంపద రద్దు చెందుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 57 దూడలకు ఉచితంగా నటన నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమంలో జే వి ఓ నరసింహ గోపాలమిత్రు సుధాకర్ శ్రీకాంతు గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ చెరువు భూమి కబ్జా.. అక్రమంగా సాగు!

- ఐదు బోర్లు, పది మోటార్లు..
50 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు?
- ఇబ్రహీంపేటలో ప్రభుత్వ భూమి ఆక్రమణపై
ఎంపీడీవోకు ఫిర్యాదు..
సమగ్ర విచారణకు సామాజిక కార్యకర్త
లింగాల ప్రభాకర్ వినతి



హాలియా,నవంబర్2(ప్రజా జ్యోతి):

అనుముల మండలంలోని ఇబ్రహీంపేట గ్రామ పరిధిలో ప్రభుత్వ చెరువు భూమి ఆక్రమణకు గురైందనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ప్రభుత్వ చెరువు శిఖం భూమిలో అక్రమంగా బోర్లు వేసి, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి సాగు చేస్తున్నారంటూ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త లింగాల ప్రభాకర్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించడంతో పాటు, అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం నిర్వహించిన ప్రజావాణి (గ్రీవెన్స్)లో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.

27 ఎకరాలకు పైగా ప్రభుత్వ చెరువు భూమి

ఇబ్రహీంపేట గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 16లో 7.24 ఎకరాలు, సర్వే నంబర్ 17లో 11.30 ఎకరాలు,సర్వే నంబర్ 68లో 7.38 ఎకరాలు కలిపి మొత్తం 27 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ చెరువు శిఖం భూమి ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోలీసు బందోబస్తు మధ్య ఈ భూమికి సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ బీఆర్ఎస్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య ఈ ప్రభుత్వ భూమిలో సాగు చేస్తున్నట్లు ఆరోపించారు.

ఐదు బోర్లు.. పది మోటార్ల వినియోగం!

ప్రభుత్వ అనుమతులు లేకుండానే సదరు వ్యక్తి ఐదు బోర్లు ఏర్పాటు చేయడంతో పాటు, సమీపంలోని చిన్న చెరువు కుంట నుంచి రెండు, మూడు మోటార్ల ద్వారా నీటిని తోడుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా సుమారు 50 కేవీ సామర్థ్యం కలిగిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి, పది మోటార్లకు సరిపడా విద్యుత్ వినియోగిస్తున్నట్లు ఆరోపించారు. ప్రభుత్వ భూమిలో విద్యుత్ స్తంభాలు, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు ఎవరు అనుమతులు ఇచ్చారో సంబంధిత శాఖల అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

కరువు పరిస్థితుల్లో నీటి వనరుల దుర్వినియోగం

ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొని భూగర్భ జలాలు తగ్గుతున్న తరుణంలో, మరోవైపు ప్రభుత్వ చెరువు భూమిని ఆక్రమించి నీటి వనరులను ఇష్టారాజ్యంగా వినియోగిస్తున్నారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అనుమతులు లేకుండా విద్యుత్ వినియోగం జరిగితే ప్రభుత్వ ఆదాయానికి లక్షల రూపాయల నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. గతంలోనే సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసినప్పటికీ ఆక్రమణలు కొనసాగుతుండటంపై రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారుల పర్యవేక్షణపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.

సంయుక్త విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వ చెరువు భూమిలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమ సాగుపై సమగ్ర విచారణ చేపట్టాలని లింగాల ప్రభాకర్ అధికారులను కోరారు. బోర్లు, విద్యుత్ స్తంభాలు, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు సంబంధించిన అనుమతులను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యుత్ వినియోగించినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. మండల తహసీల్దార్, విద్యుత్ శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి కాపాడాలని, అక్రమ సాగుకు సహకరిస్తున్న వారి వివరాలను వెల్లడించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజావాణికి నాలుగు వినతులు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 2 (ప్రజాజ్యోతి):

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం నాలుగు వినతిపత్రాలు స్వీకరించినట్లు ఎంపీడీఓ విజయ తెలిపారు. మండల స్థాయి అధికారులు కార్యక్రమానికి హాజరై ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అర్జీలను స్వీకరించారు.వీటిలో ఎంపీడీఓ కార్యాలయానికి రెండు, విద్యుత్ శాఖ ఏఈకి రెండు వినతులు అందాయి. సంబంధిత శాఖల అధికారులు అర్జీలను పరిశీలించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..



దస్రు నాయక్ సేవలు మరువలేనివి

- రాయికుంట తండా ఆవాస గ్రామం
రాందాస్ తండాలో స్వర్గీయ భూక్య దస్రు విగ్రహావిష్కరణ
- కాంగ్రెస్ నేతల నివాళులు

మోతె నవంబర్ 2(ప్రజా జ్యోతి)

ఇటీవల మరణించిన స్వర్గీయ భూక్య దస్రు నాయక్ సేవలు మరువలేనివని మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. సోమవారం మోతె మండలం రాయి కుంట తండా (రాందాస్ తండా)లో ఏర్పాటు చేసిన భూక్య దస్రు విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దస్రు నాయక్ సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ భూక్య ఉప్పయ్య, ఉపసర్పంచ్ భూక్య నరేష్, వార్డు సభ్యులు భూక్య హుస్సేన్, రాములు, శంకర్, కాంగ్రెస్ నాయకులు మేకల గురు కృష్ణ, మిక్కిలినేని రాము, ధరావత్ నాగు, హలవత్ లచ్చు, రవి, భూక్య మధు, టింకు బాబు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

వలిగొండ నవంబర్ 02(ప్రజాజ్యోతి న్యూస్)

:మండల స్థాయిలో నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఎంపీడీవో జలంధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన నాలుగు ఫిర్యాదులను సంబంధిత అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ, వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఎంపీఓ, పంచాయతీరాజ్ ఏఈ సందీప్ రెడ్డి, విద్యుత్ ఏఈ నర్సింహా, ఎంఈఓ భాస్కర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





జోగిని సుధాకర్ హత్య కేసులో పోలీసుల మెరుపు వేగం

- మూడు గంటల్లోనే కేసును ఛేదించిన పోలీసులు
- రూ.1.73 కోట్ల విలువైన సొత్తు స్వాధీనం
- నిర్మల్ జిల్లా గంజాల్ టోల్‌ప్లాజా వద్ద ఇద్దరు నిందితుల అరెస్టు
- పోలీసు అధికారులకు రివార్డులు అందజేసిన ఎస్పీ అక్షాంశ్ యాదవ్



చౌటుప్పల్, నవంబర్ 2 (ప్రజా జ్యోతి) :

జోగిని రాళ్లబండి సుధాకర్ స్వామి హత్య, దోపిడీ కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. ఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే దర్యాప్తు చేపట్టి, మూడు గంటల్లోనే మధ్యప్రదేశ్‌కు చెందిన పవన్‌కుమార్ (21), హర్ష్ సంతోష్ పాండే (24)లను నిర్మల్ జిల్లా గంజాల్ టోల్‌ప్లాజా వద్ద అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.73 కోట్ల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, నగదు, కారు, కత్తి, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. చౌటుప్పల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ వివరాలు వెల్లడించారు.అక్టోబర్ 31 రాత్రి సుధాకర్ ఇంటికి వచ్చిన ఇద్దరు యువకులు ఆయనను హత్య చేసి బంగారం, నగదుతోపాటు టాటా సఫారీ కారులో పరారయ్యారు. అర్ధరాత్రి మృతుడి ఫోన్ నుంచి వచ్చిన వాట్సాప్ వాయిస్ సందేశాలతో అనుమానం వచ్చిన మేనల్లుడు గుర్రం సురేష్ ఇంటికి వెళ్లి చూడగా గేటు తెరిచి ఉంది. కారు కనిపించకపోవడంతో వెంటనే చౌటుప్పల్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించగా సుధాకర్ చేతులు, కాళ్లు చీరలతో కట్టివేసి, కత్తిపోట్లకు గురై మృతిచెంది కనిపించాడు.కారు నంబరు, సాంకేతిక ఆధారాల ద్వారా నిందితులు నాగ్‌పూర్ వైపు వెళ్తున్నట్లు గుర్తించిన పోలీసులు ఎన్‌హెచ్-44పై టోల్‌ప్లాజాలను అప్రమత్తం చేశారు. దీంతో ఈ నేల 1 తేదీన తెల్లవారుజామున 4.05 గంటలకు గంజాల్ టోల్‌ప్లాజా వద్ద నిర్మల్ జిల్లా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన చౌటుప్పల్ డీఎస్పీ పి.మధుసూదన్‌రెడ్డి, సీఐ డి.సతీష్‌రెడ్డి, సీసీఎస్ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐలు కనకటి యాదగిరి, రవీందర్, అజయ్ భార్గవ్‌తోపాటు పోలీసు సిబ్బందికి ఎస్పీ అక్షాంశ్ యాదవ్ రివార్డులు అందజేసి అభినందించారు. నిందితుల పట్టివేతలో సహకరించిన నిర్మల్ జిల్లా పోలీసుల సేవలను కూడా ప్రశంసించారు.





సీసీ కెమెరాలు, సైబర్ నేరాలపై అవగాహన

చింతలపాలెం, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):

మండలంలోని దొండపాడు గ్రామంలో సోమవారం సీసీ కెమెరాల ఏర్పాటు, సైబర్ నేరాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఎస్సై పరమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యత, వాటి ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పరమేష్ సూచించారు. సైబర్ నేరాలపై 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు పోలీసులకు సహకరించి నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని ఎస్సై పరమేష్ కోరారు.



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు చేసుకోవాలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్ పిలుపు

మరంపల్లి నవంబర్ 2 (ప్రజా జ్యోతి)

రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనల మేరకు నల్లగొండ--వరంగల్--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని మరంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్ కోరారు.మండలంలోని అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకునేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాలని సూచించారు.పట్టభద్రులందరూ ఓటు నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



సి ఇ సి జ్ఞానేష్ ను తొలగించడంతోపాటు శిక్షించాలి

- ఎస్ ఐ ఆర్ రద్దు చేయాలి

- ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్

మిర్యాలగూడ,నవంబర్ 02,(ప్రజాజ్యోతి):

ఎస్ఐఆర్ రద్దు చేసి , సిఇసి జ్ఞానేష్ ను తొలగించడమే కాదు శిక్షించాల్సిందేనని ప్రముఖ రాజకీయ, సామాజిక విశ్లేషకులు పరకాల ప్రభాకర్ కోరారు. సోమవారం రాత్రి ప్రత్యేక విస్తృత ఓటర్ జాబితా సవరణ (ఎస్ఐఆర్)రద్దు కోరుతూ నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎస్ఐఆర్ అసలు వద్దని ఉద్యమించాలన్నారు. ఎస్ఐఆర్ పై దేశ రాజధాని ఢిల్లీ జంతర్ మంతర్ లోనే కాదు ప్రతి పట్టణం, గ్రామం, నగరం లో నిరసన తెలపాలన్నారు.కేంద్ర మళ్ళీ సర్ ప్రక్రియ పేరు ఎత్తకుండా ఉద్యమించాలన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రల్లో ఓట్ల తొలగింపు జరిగిందని ఆయన ఆరోపించారు. ఈ సదస్సులో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రవిచందర్, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, సీపీఎం నాయకులు డి.మల్లేష్, సిపిఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ బీసం రామయ్య, సామాజిక కార్యకర్త డాక్టర్ జె.రాజు, విద్యావంతుల వేదిక అధ్యక్షుడు అంబటి నాగయ్య, ప్రజావేదిక డాక్టర్ ముప్పా రామారావు, ఖుర్బాన్ అలీ,



రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం!

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్



హాలియా,నవంబర్2(ప్రజా జ్యోతి):

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండలంలోని పులిమామిడి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామ సర్పంచ్ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డితో కలసి సోమవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా రావుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకుండా,నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కొనుగోళ్లలో జాప్యం జరగకుండా, పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు.రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే వారు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లభించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర, కొనుగోలు కేంద్రాల సదుపాయాలను రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకుని ఆర్థికంగా లబ్ధి పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సైదులు,ఏపీవో లక్ష్మీనారాయణ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

మరణం ప్రతి మనిషి జీవితంలో సహజమైంది ..

- ఫాదర్ పోగుల రాజారెడ్డి - భక్తిశ్రద్ధలతో సంస్మరణ దివ్యబలి పూజ

- క్రైస్తవుల బరియల్ గ్రౌండ్‌లో ప్రత్యేక ప్రార్థనలు..

ఆత్మశాంతి కోసం వేడుకోలు

మరంపల్లి నవంబర్ 2 (ప్రజా జ్యోతి)





మరంపల్లి మండల కేంద్రంలోని క్రైస్తవుల బరియల్ గ్రౌండ్‌లో ఫాదర్ పోగుల రాజారెడ్డి ఆధ్వర్యంలో సంస్మరణ దివ్యబలి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా గతించిన తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయులను క్రైస్తవులు స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మరణించిన వారి ఆత్మలకు నిత్యశాంతి కలగాలని,దేవుని కృప వారిపై ఉండాలని ప్రార్థిస్తూ దివ్యబలిని సమర్పించారు.ఈ సందర్భంగా ఫాదర్ పోగుల రాజారెడ్డి మాట్లాడుతూ మరణం ప్రతి మనిషి జీవితంలో సహజమైనదని, మన మధ్య లేకపోయినా మన ఆత్మీయుల జ్ఞాపకాలు ఎప్పటికీ మన హృదయాల్లో నిలిచిపోతాయని అన్నారు. మరణించిన వారి ఆత్మలకు దేవుడు నిత్యశాంతిని ప్రసాదించాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని ప్రార్థించారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ, సేవాభావంతో జీవించాలని క్రైస్తవులకు ఆధ్యాత్మిక సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఫాదర్స్ క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొని మరణించిన తమ ఆత్మీయులకు ప్రార్థనల ద్వారా నివాళులర్పించారు.

కట్టంగూర్‌లో ఎల్‌నినో సమన్వయ కమిటీ ఏర్పాటు

- జల సంరక్షణే లక్ష్యంగా ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణం

- ఏపీఓ కె. రామ్మోహన్

నల్లగొండ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

కట్టంగూరు : ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు కట్టంగూర్ లో సోమవారం రోజున మండల స్థాయిలో ఎల్‌నినో సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఎంపీడీవో జి. అంజన్‌రెడ్డి చైర్మన్‌గా, ఏపీఓ కె. రామ్మోహన్ కన్వీనర్‌గా కమిటీని నియమించారు.



ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు. భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటి సంరక్షణలో భాగంగా ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత నిర్మించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పెంపొందించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని నిర్ణయించారు.కమిటీ చైర్మన్‌గా ఎంపీడీవో జి. అంజన్‌రెడ్డి, కన్వీనర్‌గా ఏపీఓ కె. రామ్మోహన్‌తో పాటు వివిధ శాఖలసభ్యులుగా ఏఈ పీఆర్ కె. సందీప్‌రెడ్డి, ఏఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్. రాజు, మండల వ్యవసాయ అధికారి గిరిధర్, ఎంహెచ్ఎస్ఓ ఎస్. శ్వేత, వీఎస్ఏ డాక్టర్ వి. రవి, ఎంఈఓ ఎం. శ్రీలత, ఎంపీఓ కె. స్వరూపరాణి, ఏపీఎం నరహరి అధికారులను సభ్యులుగా నియమించారు. సంబంధిత శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ అమలు చేయాలని సూచించారు.

తుఫాను ప్రభావంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తహసీల్దార్ స్రవంతి

గరిడేపల్లి,నవంబర్ 02(ప్రజా జ్యోతి):



తుఫాను మురాసు ప్రభావంతో భారీ వర్షాలు,ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గరిడేపల్లి తహసీల్దార్ స్రవంతి సూచించారు.నవంబర్ 2 సాయంత్రం నుంచి 3వ తేదీ ఉదయం వరకు వర్షాలు,ఉరు ములు,మెరుపులతో పాటు బల మైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లవద్దని,చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడవద్దని సూచించారు. రైతులు పంటలు,పశువుల విష యంలో జాగ్రత్తలు తీసుకోవాల ని,లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరా రు.విద్యుత్ తీగలు తెగిపడిన చోట్లకు వెళ్లవద్దని,అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తహసీల్దార్ స్రవంతి సూచించారు.

ప్రత్యామ్నాయ పంటలతోనే రైతుకు లాభం

చిట్యాల నవంబర్ 02(ప్రజా జ్యోతి):

చిట్యాల: ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వచ్చే ఆసంగిలో వరి సాగు మానుకుని ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు రైతులకు పిలుపునిచ్చారు.చిట్యాల అన్నపూర్ణ రైతు ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో రైల్వేగేటు వద్దని దొడ్డురకం వరి కొనుగోలు కేంద్రంలో కేతు బచావో అభియాన్ కింద రైతుల సమావేశం జరిగింది.హైదరాబాద్ క్రిడా శాస్త్రవేత్తలు ఎ.కె. ఇండోరియా, మనోరంజన్ కుమార్ హాజరై అధిక దిగుబడులకు పాటించాల్సిన మెళకువలను వివరించారు.మండల వ్యవసాయాధికారి గిరిబాబు మాట్లాడుతూ వాతావరణ మార్పుల దృష్ట్యా వరికి బదులు తక్కువ నీటితో పండే పంటలు ఎంచుకోవాలని సూచించారు.అదే కేంద్రంలో క్వింటాలుకు గ్రేడు-ఏ రకానికి 2461 రూపాయలు, సాధారణ రకానికి 2441 రూపాయల మద్దతు ధర లభిస్తుందని, ధాన్యంతో పాటు భూమి పాసు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నకలు, రైతు పేరిట ఉన్న మొబైల్ నంబరు తప్పనిసరిగా తేవాలని అధికారులు స్పష్టం చేశారు.



కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోండి: ఎంపీడీవోకు బీజేపీ వినతి

చిట్యాల నవంబర్ 02 (ప్రజా జ్యోతి):

చిట్యాల పట్టణంలోని ఎంపీఎల్ ఫ్యాక్టరీ, రైస్ మిల్లుల నుంచి వెలువడుతున్న తీవ్ర కాలుష్యంపై చర్యలు తీసుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఫ్యాక్టరీ నుంచి వస్తున్న దుమ్ము, నల్లటి పొగతో ఇళ్లపై దుమ్ము పేరుకుపోతుందని, చిన్న పిల్లలు, వృద్ధులకు దగ్గు, ఆయాసం, కంటి మంట వస్తున్నాయని తెలిపారు.రైస్ మిల్లుల ఊక, దుమ్ముతో ఇళ్లలోకి, ఆహారంపై పడుతుందని, రోడ్లపై ఊకతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు.కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో తనిఖీలు చేయించాలని, స్ప్రింక్లర్లు, డస్ట్ ఫిల్టర్లు, గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయాలని, ప్రభావిత కాలనీల్లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సుంచు శ్రీనివాస్, కన్నె బోయన మహేలింగం యాదవ్, చికిల మెట్ల అశోక్, పల్లె వెంకన్న గౌడ్, జయరాపు రామకృష్ణ, గంజి గోవర్ధన్, గోషిక వెంకటేశం, ఈదుదల మల్లేశ్, కంచర్ల శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

